క్లుప్తంగా

నేడు సత్యసాయి మందిరంలో జయంతి

జడ్చర్ల టౌన్: పట్టణంలోని సత్యసాయి మందిరంలో సత్యసాయిబాబ జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం పుట్టుపండగ నిర్వహించనున్నట్లు సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. వేడుకల్లో భాగంగా ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, స్వామి పాదుకాక్షీరాభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం, పుట్టపర్తి వాస్తవ్యులు రాజారావు ఆధ్యాత్మిక సందేశం ఉంటాయన్నారు. మధ్యాహ్నం అన్నదానం చేసి సాయంత్రం పల్లకీసేవ నిర్వహిస్తామన్నారు. రాత్రి 7గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, కేక్‌కటింగ్ ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

జడ్చర్ల టౌన్: వచ్చే నెల 5నుంచి ప్రారంభం కానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మార్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు గోపాల్, వెంకటేశ్, చెన్నయ్య, నాగేషలు పాల్గొన్నారు.

వంశరాజ్ కులస్తులు అభివృద్ధి సాధించాలి



రాజాపూర్: వంశరాజ్ కులస్తులు విద్యా, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు రానున్న స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని వంశరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పాశం నర్సింహులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వంశరాజ్‌లను బీసీ ఏలో నుంచి డీఎస్‌టీ గ్రూపుగా ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కోటాను తమకు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలో ముసాయిబ్‌అహ్మద్



కోయిల్‌కొండ: ఈనెల 23నుంచి 25 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముసాయిబ్ అహ్మద్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మొగులాల్ తెలిపారు. అండర్–14 జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ముసాయిబ్‌అహ్మద్ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడాకారుడిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటాజీ, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో పశువైద్య శిబిరం

జడ్చర్ల టౌన్: మండలంలోని గొల్లపల్లిలో ఆసరా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 40 పశువులకు సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా. శివరాజ్, స్వాతి, ఆషారాణి, సొసైటీ నిర్వాహకులు లక్ష్మీ చక్రారెడ్డి పాల్గొన్నారు.

స్విట్స్ కళాశాలలో ముగిసిన జాబ్‌మేళా



దేవరకద్ర: శ్రీ విశ్వేశ్వరయ్య కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాబ్‌మేళా శుక్రవారం ముగిసింది. సుమారు 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు, హెచ్‌ఆర్‌లు పాల్గొని విద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. బీటెక్, ఎంబీఏ, బీ ఫార్మసీ అర్హత కలిగిన విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనగా 80 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకర్ తెలిపారు. విద్యార్థులకు ఉపాధి లభించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుధాకర్, శ్వేత, మహ్మద్ తౌఫిక్, బాలీశ్వర్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- కేజీబీవీని సందర్శించిన జెడ్పీ సీఈఓ
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: జడ్చర్ల టౌన్ మండలంలోని కేజీబీవీ పాఠశాల, కావేరమ్మపేట పీఎస్, జడ్చర్ల జెడ్పీ హైస్కూల్‌ను జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ మంజులాదేవిలు సందర్శించారు. కేజీబీవీలో వంటగది, వంట పాత్రలు, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. మధ్యాహ్నభోజనం పరిశీలించి విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జడ్చర్ల జెడ్పీహైస్కూల్, కేవీపీటీ పాఠశాలలు సైతం సందర్శించారు. అంతకుముందు గోప్లాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

● దేవరకద్ర మండలంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తహసీల్దార్ సి.కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ బలరాంలు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆర్‌ఐ శరత్, పలువురు ఉన్నారు.



నవాబ్‌పేట యన్మన్‌గండ్ల పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న అధికారులు

● కస్తూర్బాలో విద్యార్థినులకు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ వెంకటాజీ అన్నారు. కోయిల్‌కొండ మండల కేంద్రంలోని కస్తూర్బాలో మధ్యాహ్న భోజనం పరిశీలించి వి ద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

● హన్వాడ మండలంలోని యారోనిపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ గోపాల్‌నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రార్థనా సమయానికి చేరుకున్న ఆయన విద్యార్థులతో ప్రార్థన చేయించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి, విద్యార్థులకు క్రమశిక్షణ, మెరుగైన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. సీఆర్‌పీ కిషన్‌నాయక్ ఉన్నారు.

● నవాబుపేట మండలంలోని యన్మన్‌గండ్ల, నవాబుపేట జెడ్పీ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ నాగ్యానాయక్ పరిశీలించారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.



జడ్చర్ల భోజనం పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ



కోయిలకొండలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ వెంకటాజీ



హన్వాడలో విద్యార్థితో మాట్లాడుతున్న ఎంఈఓ గోపాల్‌నాయక్

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న అధికారులు



మిడ్జిల్‌లో ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న శివకాంత్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. శుక్రవారం 1,310 ఇళ్ల వద్దకు ఎన్యుమరేటర్లు వెళ్లి ఆయా కుటుంబ యజమానుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. మొత్తం 49వార్డుల పరిధిలో ఇప్పటివరకు 52,931 ఇళ్లకు సంబంధించిన సమాచారం నమోదు చేయగలిగారు.

సర్వేను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్

నవాబుపేట: సామాజిక సర్వే కార్యక్రమానికి సంబంధించిన సర్వే పత్రాల ఎంట్రీని జాగ్రత్తగా చేయాలని జిల్లా అబ్జర్వర్ బాలునాయక్ సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంట్రీ కార్యక్రమంలో అందరు జాగ్రత్తగా వ్యవహరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రశ్నకు జవాబులు చూసి వారి కోడ్‌లను కచ్చితంగా ఎంట్రీ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్ ఉన్నారు.

రోజు 25–30 ఇళ్లు సర్వే చేయాలి

మిడ్జిల్: గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు రోజు 25–30 ఇళ్లు సర్వే చేసి ఇమ్యునైజేషన్ చేయని చిన్నారులను గుర్తించి వారికి చేయాలని వైద్యాధికారి శివకాంత్ సూచించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలకు, హెల్త్ అసిస్టెంట్స్‌కు, ఆశా కార్యకర్తలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏడురోజుల పాటు వైద్య సిబ్బంది సర్వే చేస్తారని తెలి పారు. సమావేశంలో డాక్టర్స్ సౌజన్య, శశాంక్, అనూష, సూపర్‌వైజర్లు ప్రసాద్, సునంద ఉన్నారు.

ఘనంగా వాసవీమాత పూజలు



దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయంలో శుక్రవారం ఘనంగా వాసవీమాతకు పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించి లలిత నామార్చన చేశారు. అనంతరం అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు.

'ఈఎల్స్ మంజూరు చేయాలి'



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: గత పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి ఐదు రోజుల ఈఎల్స్ మంజూరు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జిల్లా అధ్యక్షుడు పి.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి కె.బాలశంకర్ కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఈఓ కార్యాలయంలో కొత్త డీఈఓ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే జనగామ, కేవీరంగారెడ్డి జిల్లాలలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ జిల్లాలోనూ ఆ అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జె.పవన్‌కుమార్, ఎం.విజయకుమార్, బాలుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై అవగాహన ర్యాలీ

జడ్చర్ల టౌన్: స్థానిక శ్రీచైతన్య టెక్నోస్కూల్ నిర్వహించిన స్మార్ట్ లివింగ్ కార్యక్రమాన్ని ఎంఈఓ మంజులాదేవి అభినందించారు. ప్రతినెలా నిర్వహించే స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసే విధంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు మంచి స్ఫూర్తిని ఇస్తాయన్నారు. చిన్ననాటి నుంచే ట్రాఫిక్ రూల్స్ పాటించటం వల్ల ప్రమాదాలు అరికట్టవచ్చని, ఎట్టి పరిస్థితుల్లో లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజీలా పర్వీన్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, డీన్ విజయవర్ధన్‌రెడ్డి, స్రవంతి, స్వామి, శ్రీకాంత్, సంధ్య, సాకేత్ ప్రవీణ్ పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ మంజులాదేవి

కాంగ్రెస్ సదర్‌ను రాజకీయం చేసింది

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఎనిమిది సంవత్సరాలుగా సదర్ ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించామని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాలను రాజకీయం చేసిందని యాదవ సంఘం నియోవర్గ అధ్యక్షులు సాయిలు యాదవ్ అన్నారు. శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభిమానులు ఆయనను ఎత్తుకొని వెళ్లారని, అయన మీద అభిమానం చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తట్టుకోలేక తాగివచ్చారని ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఎంతో వైభవంగా సదర్ నిర్వహించమని, రాజకీయాలు ఎన్నడూ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవుల మ ధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. సదర్‌కు పిలిచి మాజీ మంత్రికి కుర్చీ ఇవ్వలేని సంస్కారం కాంగ్రెస్ పార్టీ నాయకులదన్నారు. సమా వేశంలో యాదవ యువత సంఘం అధ్యక్షులు శివయాదవ్, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ రాజ్‌గోపాల్, చెన్నయ్య, రాజుయాదవ్, యాదవ సంఘం ఉపాధ్యక్షులు రామకృష్ణ యాదవ్, గణేష్ యాదవ్, పట్టణ యాదవ సంఘం యువజన నాయకులు, రాఘవేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనారాయణ, పర్వతాలు యాదవ్, కేశవులు యాదవ్, యాదయ్య యాదవ్, వెంకటయ్య యాదవ్, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాదవ సంఘంనాయకులు

లైసెన్స్ లేకండా వ్యాపారం చేస్తే సీజ్ చెస్తాం



కోస్గిరూరల్: ఫర్టిలైజర్స్ దుకాణాలకు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే సీజ్ చేస్తామని గుండుమాల్ మండల వ్యవసాయ ఆధికారిణి రేష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఫర్టిలైజర్స్ డీలర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు, రశీదు బుక్కులు విధిగా అందుబాటులో ఉంచాలని, ఎరువులు తప్పనిసరిగా ఈపాస్ ద్వారానే విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువులు నిర్ణయించిన ధరలకు విక్రయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈఓలు తిరుపతి, హర్షవర్ధన్ ఉన్నారు.

ఘనంగా దొరోళ్ల లక్ష్మమ్మ బోనాలు



బోనాలతో వస్తున్న మహిళలు

కోస్గి: పట్టణ శివారులోని దొరోళ్ల లక్ష్మమ్మ గ్రామ దేవతకు ముదిరాజ్‌లు శుక్రవారం రాత్రి బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం చివరి శుక్రవారం అమ్మవారికి బోనాల వేడుకను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బెస్త కులస్తులు తమ కులవృత్తికి వాడే చేపల వలలను ప్రత్యేకంగా అలంకరించగా మహిళలు, యువతులు బోనాలతో ర్యాలీగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ వేడుకల్లో నిర్వహించిన పోతురాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంతాలతోపాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా పోతురాజుల విన్యాసాలు

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

- చిన్నదర్పల్లిలో ఎమ్మెల్యే యెన్నం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

హన్వాడ: రాబోయే ఎన్నికల్లో చిన్నదర్పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరాలని, పాత కొత్త అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీకి అండగా నిలవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చిన్నదర్పల్లి మున్సిపల్ వార్డులో చేరికల కార్యక్రమం నిర్వహించారు. చిన్నదర్పల్లికి చెందిన దాదాపు 100మంది బీఆర్‌ఎస్ నుంచి కుమార్‌గౌడ్ సారథ్యంలో నాగురాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాల్సి ఉందని, వాటన్నింటిని పూర్తి చే యాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని, వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు అందిస్తామన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, ఏఎంసీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్దవి జయ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేందర్, తిర్పతయ్య, యాదయ్య, రమేష్, శ్రీహరి పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 31వ వార్డు పరిధిలోని వీరన్నపేట పక్క నుంచి వెళ్తున్న బైపాస్‌ను ప్రజలు దాటేలా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. అక్కడికి వచ్చిన ఆయనకు బైపాస్ ఏర్పాటుతో అటు, ఇటువైపు ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరువైపులా అనుకూలంగా ఉండేలా ఈ వంతెన ఏర్పాటు చేస్తామన్నారు.

నూతన బోర్ మోటార్ ప్రారంభం

పాలమూరు: జిల్లా కేంద్రంలోని టీడీగుట్టలో ఉన్న జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్, ఫైర్ ఆఫీ సర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో అయ్యప్ప నామస్మరణ

భూత్పూర్: మండలంలోని అన్నాసాగర్‌లో శుక్రవారం ఎస్.సురేందర్‌రెడ్డి నారికేళ స్వామి (18వ సారి) మాలధారణ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సురేందర్‌రెడ్డికి 18 కలుశాలకు వన మూలికలతో కూడిన నీటితో అభిషేకం చేయించారు. 18సార్లు మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు అభిషేకం చేశారు. అయ్యప్పకు అభిషేకం, పదునెట్టాంబడికి పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ గురుస్వాములు మాలాద్రి, పంబరాజు, వెంకట్‌రెడ్డి, నవీన్ గురుస్వామి, వెంకటేశ్వర్‌రావు గురుస్వామి, అన్నాసాగర్, భూత్పూర్, అమిస్తాపూర్‌లతో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు.

దీక్ష చేపట్టిన అయ్యప్పస్వాములు

మహమ్మదాబాద్: కార్తీకమాసం చివరి శుక్రవారం రోజున ఉమ్మడి మండల వ్యాప్తంగా ఆయా గ్రా మాల నుంచి సుమారు 100మంది అయ్యప్పస్వాములు మాలలు ధరించారు. మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం కాంతిమలశిఖరంపై మొదటిరోజు అయ్యప్పనామస్మరణతో మార్మోగింది. గురుస్వాములు శ్రీనివాస్, రాజుగౌడ్, గోపాల్, చెన్నయ్య, రవి, వేణుగౌడ్, బాల్‌రాజ్ స్వాముల ఆధ్వర్యంలో స్వాములు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పకొండపై పరిగి ఎమ్మెల్యే ఆదేశాలతో బోరు వేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతిబాయి, వైస్‌ఎంపీపీ రాధారెడ్డి, మాజీ ఎంపీటీసీ అక్బర్, అనంతయ్యగుప్త, రహీం పాల్గొన్నారు.



అన్నాసాగర్‌లో అయ్యప్పకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మహమ్మదాబాద్ అయ్యప్పకొండపై బోరువేయిస్తున్న స్వాములు

ఎల్లమ్మ దేవాలయంలో దీపోత్సవం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని విద్యానగర్ ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం దీపోత్సవ వేడుకలు నిర్వహించారు. కాలనీ మహిళలతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన మహిళలు ఆలయంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు. శుక్రవారం సైతం పెద్ద సంఖ్యలో భక్తులు దీపాలు వెలిగించారు.

25న అయ్యప్పస్వామి దేవాలయంలో..

ఈనెల 25 కార్తీక చివరి సోమవారం రోజు జ్ఞాన సరస్వతి సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రంజిత్‌బాబు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ సహకారంతో నిర్వహిస్తున్న దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



ఎల్లమ్మ దేవాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాజ్‌కుమార్ కోరారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డులో మహాధర్నా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మహాధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని కోరారు. కార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రకాంత్, ప్రవీణ్‌కుమార్, నాగరాజు, వెంకటయ్య, ఆంజనేయులు, గిరి పాల్గొన్నారు.



కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

హామీల అమలు కోసం నిరాహార దీక్షలు

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్, కో – చైర్మన్ అందె రాంబాబు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్‌ను రూ. 4,016 నుంచి రూ.6 వేలు, వితంతు, ఇతర చేయూత పెన్షన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణిత వారికి రూ.15 వేలు పెన్షన్ ప్రతినెల 5వ తేదీలోపు ఇవ్వాలన్నారు. శారీరక వికలాంగుల రోస్టర్ 56ను, బధిరుల రోస్టర్ 31ను 10లోపు మార్చి బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ రంగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించి, ఉన్నత విద్యా రంగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయడంతో పాటు వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా ఉంచుతూ జీఓ 34ను తక్షణమే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్ల జంగయ్య, శంకర్‌యాదవ్, బిచ్చానాయక్, విజయభాస్కర్‌రెడ్డి, పారిజాత, సుజాత, రజిత పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దివ్యాంగులు